


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 09 ఫిబ్రవరి 2026 పేజీలు 03




దేవాలయ రజతోత్సవ వేడుకలో

## పాల్గొన్న కలెక్టర్

ఆదిలాబాద్, ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్ తిర్పెల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా.ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భాలయంలోని సీతారామ లక్ష్మణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంతోష్, జోషి, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## నిష్పక్షపాత ఎన్నికలే

### జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం

- ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించాలి
- ప్రచార గడువు ముగిసిన తర్వాత ప్రచారం నిషేధం
- సీసీ కెమెరాల నిఘాలో అన్ని పోలింగ్ కేంద్రాలు
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్.**

ఈ నెల 11వ తేదీన నిర్మల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు జరగనున్న ఎన్నికలను ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసింది అని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు.ఎన్నికల సమయం మొదలు కొని ఫలితాలు వెల్లడించే వరకు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా అంతటా ముందస్తు చర్యలు చేపట్టామని, ఎన్నికల ప్రక్రియ మొత్తం కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, ఎలక్షన్ సెల్ ద్వారా నిరంతరం పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలు మరియు కీలక ప్రాంతాలు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నాయని స్పష్టం చేశారు.ప్రచార సమయం రేపు అనగా 9వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని తెలిపారు. ప్రచార సమయం ముగిశాక అభ్యర్థులు లేదా వారి మద్దతుదారులు ఎవరూ కూడా ప్రచారం నిర్వహించరాదని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రచారం నిర్వహిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కేసులు నమోదైతే అభ్యర్థిత్వం కూడా కోల్పోయే అవకాశముందని హెచ్చరించారు.సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు సైలెన్స్ డేగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమయంలో స్థానికేతరులు, ఓటర్లు కానివారు కాలనీలు, వార్డుల్లో సంచరించరాదని, అక్కడ ఉండకూడదని స్పష్టం చేశారు.ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులు వంటి వాటితో ప్రలోభాలకు గురిచేయవద్దని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.ఓటర్లు ఎలాంటి భయాలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల కోరారు.



పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా

## నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి8, సూర్య మేజర్ న్యూస్ :**



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరుగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిసిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎలాంటి పొరపాట్లు లేకుండా

### పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న



పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎస్.ఎం. ఫంక్షన్ హాల్ లో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

( మిగితా...2లో )

## పీవోలు, ఏపీవో ల అవగాహన సదస్సు

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 08, సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 11న జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పీవోలు, ఏపీవో లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రత్యేక అధికారి తహసిల్దార్ దిలీప్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ ప్రక్రియలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలి అని అన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ ప్రక్రియను ఏలాంటి తప్పిదాలకు తావు లేకుండా నిర్వహించాల్సిన విధానాలపై స్క్రీన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్స్ ల వినియోగం, పోస్టల్ ఓట్ల నిర్వహణతో పాటు, ఎన్నికల రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, పీవోలు, ఏపీవో లు తదితరులు పాల్గొన్నారు.




అడవి పంది దాడిలో

## రైతుకు తీవ్ర గాయాలు

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన



దబ్బుల రాములు అనే రైతు ఆదివారం పని నిమిత్తం ప్రాణహిత కాలువ సమీపంలో నీ తన పత్తి చేనుకు వెళ్లాడు. ఈక్రమంలో అడవి పంది ఒక్కసారిగా రైతుపై దాడి చేసి తీవ్ర గాయాలు చేయడం జరిగింది. దీనిని గమనించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు.అటవీ శాఖ అధికారులు స్పందించి వన్యప్రాణుల దాడుల నుంచి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు

# గ్రామాల అభివృద్ధికి దశలవారీగా కృషి చేస్తా- ఎమ్మెల్యే రామారావు పటేల్

## - 2 కోట్ల 80 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**లోకేశ్వరం,సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణాలకు పట్టుకొమ్మలైన గ్రామాలో మౌలిక వసతుల కల్పన, వాటి అభివృద్ధికి దశరవారీగా కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. రూపాయలు 2.80 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మండల



కేంద్రమైన లోకేశ్వరంతో పాటు మండలంలోని అబ్దుల్లాపూర్,వట్టోలి, పంచగుడి,మోడం,గడ్చంద, బాగాపూర్,బిలోలి,పోట్ పెల్లి,రాజురా, గ్రామాలలో వివో భవనాలు, మన్మథ్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ,వివో భవనం,సాత్గాం, గ్రామంలో గ్రామ సచివాలయం నిర్మాణాలకు శనివారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల,మహిళా సంఘాల అభివృద్ధి,ప్రజల సంక్షేమమే తన ముఖ్య లక్ష్యమని ప్రజల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ సాయి కృష్ణ, ఆయాగ్రామాల సర్పంచులు,ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి,భాజపా మండల కన్వీనర్ బొడికె సాయన్న,నాయకులు రాజేష్ బాబు,బద్దం గంగారెడ్డి, మామిడి నారాయణరెడ్డి,దడిగే భోజన్న,చిన్నారావు,రత్నాకర్ రావు, లింగారెడ్డి, విలాస్,శ్రీధర్, జై సాగర్ రావు, రాజశేఖర్, లోలంజీవన్, నరేష్, సాయందేర్,గంజాల గంగాధర్, ఆనందరావు పటేల్, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది,మహిళలు,గ్రామస్తులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం

# క్యాలెండర్ ఆవిష్కరణ

**మంచిర్యాల టౌన్, జనవరి 8,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను ఆదివారం టీఎన్జీవోస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, పొన్న మల్లయ్య,తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సమక్షంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉద్యోగ సంక్షేమం చాటడానికి కృషి చేస్తుందని అన్నారు.టీ ఇ జె ఏ సి మంచిర్యాల జిల్లా తరఫున తెలంగాణ పద్మశాలి ఉద్యమ సంఘం సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. పొన్నమల్లయ్య జిల్లా అధ్యక్షులు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అన్ని శాఖల్లో పని చేస్తున్న పద్మశాలి ఉద్యోగులందరూ పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ సమన్వయంగా సంఘం బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.పద్మశాలి పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడానికి పద్మశాలి ఉద్యోగులు తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు. పద్మశాలి మ్యారేజ్ బ్యూరో ప్రతి ఆదివారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు వరంగల్, హైదరాబాద్,నల్గొండ,కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పెళ్లి సంబంధాలు కావలసినవారు సంప్రదించవచ్చని తెలిపారు. గ్రూప్ 2,4 లలో ఉద్యోగాలు పొందిన సాయికిరణ్ జె టీ ఓ, లికిత్ ఏ ఇ ఇ, భోగ రాజేశ్వర్ జూనియర్ అసిస్టెంట్ జె.గణేష్ జూనియర్ అసిస్టెంట్ జి.దినేష్, జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.పద్మశాలి సంఘం మంచిర్యాల జిల్లాలో కమిటీలో నూతనంగా ఎన్నుకోబడిన గుండేటి అరుణ, సిహెచ్ వాసుదేవ్, సి హెచ్.వెంకటేశం,బేతు కళావతి, గాదర్ల కిరణ్మయి, గుండేటి సుధీర్ నల్ల కావ్య, సిరిపురం రవీందర్, దాసరి జ్యోతి ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండేటి అరుణ,రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం తెలంగాణ పద్మశాలి సంఘం గుండేటి యోగేశ్వర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత తెలంగాణ వాల్టా ఆక్ట్ మెంబర్ గుండేటి నాందేవ్, అధ్యక్షులు మంచిర్యాల జిల్లా వైద్య ఉద్యోగుల ఐక్యవేదిక నడిమెట్ల సత్యనారాయణ,తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి భోగ సురేందర్,టి ఎన్ జి ఓ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు రాంకుమార్,తిరుపతి, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, మంచిర్యాల జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ

**కడెం,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని ఆయా గ్రామాల్లో పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా ఉదయాన్నే లేచి నియమనిష్ఠలతో ఇంటి వద్ద బోనాలకు వండుకొని నెత్తిన బోనమెత్తుకొని కడెం మండలంలోని కన్నాపూర్ గ్రామ శివారులో గల పోచమ్మ తల్లి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు.అనంతరం పోచమ్మ తల్లికి బోనాలకు సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. పిల్ల పాపల్ని చల్లగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు.అయితే పంటపొలాల్లో ఆలయం ఉండడం మూలంగా ఆలయానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో భక్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆలయానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

### కృష్ణవేణి పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు

# ఘనంగా వీడ్కోలు

**ఖానాపూర్ రూరల్ ఫిబ్రవరి 8 సూర్య మేజర్ న్యూస్**

కృష్ణవేణి పాఠశాలలు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు వారి యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ గోగుల రమేష్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు జరగబోయే వార్షిక పరీక్షలు సంబంధించిన సందేహాలను విప్పత్తి చేయడం జరిగింది. హై స్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను తమ సబ్జెక్టు వారీగా ఉత్తమ మార్కులు ఏ విధంగా పొందాలో వివరించడం జరిగింది .ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా గాండ్ల శ్రీనివాస్ ,గాండ్ల కీర్తి హాజరై మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మంచిగా చదువుకొని మంచి మార్కులు తీసుకురావాలని కోరారు. తల్లిదండ్రుల పేరు తీసుకురావాలని, కృష్ణవేణి పాఠశాలకు కూడా పేరు తీసుకారాలని కోరినారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలియజేశారు.



### ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియ

# పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు



బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరుగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిసిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్



రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించి నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సి.సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన

# కమ్మర్ గాం సర్పంచ్

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 8,సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలం లోని కమ్మర్ గాం గ్రామపంచాయతీ కి చెందిన సర్పంచ్ కొంద్రా సులోచన భాస్కర్ గౌడ్ తో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై




అనిల్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో శాంతియుత వాతావరణం కొనసాగిస్తూ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని,ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకువస్తామని సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ గాం గ్రామస్తులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టు నిందితుడి అరెస్ట్

## - టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడుతూ తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై అదిలాబాద్ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు.ఎన్నికల సమయంలో సోషల్ మీడియా వేదికగా అభ్యర్థులను కించపరిచేలా, ప్రజలను రెచ్చగొట్టేలా, గెలుపోటములను ప్రభావితం చేసేలా పోస్టులు పెట్టడం చట్టరీత్య నేరమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ రెచ్చగొట్టే




పోస్టులు చేసిన ఆడేపు రవిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వెల్లడించారు.నిందితుడి వద్ద నుండి సోషల్ మీడియాలో పోస్టులు చేయడానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేలా తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత వ్యాఖ్యలు, అభ్యర్థుల వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సోషల్ మీడియాలో అపోహలు, తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టకుండా జాగ్రత్తలు పాటించాలని టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని హెచ్చరించారు.

## బీజేపీ పార్టీ తోనే ఖానాపూర్ పట్టణ అభివృద్ధి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని మహారాష్ట్ర మాజీ ఎంపీ నవనీత్ రానా కౌర్ పిలుపునిచ్చారు . ఖానాపూర్ లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రితీష్ రాథోడ్ తో కలిసి పాల్గొని మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు . రైతుబంధు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలలో ప్రజలకు అన్యాయం చేసిందని మండిపడ్డారు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఖానాపూర్ నుండి వేరే ప్రాంతానికి తరలించి ఇక్కడి ప్రజలకు, విద్యార్థులకు అన్యాయం చేశారని స్థానిక ఎమ్మెల్యే పై ఆగ్రహం వ్యక్తం చేశారు.బిజెపి పార్టీతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అన్నారు. గతంలో టిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో కాలక్షేపం చేస్తుందని ప్రజలను ఓట్లు అడిగే నైతిక విలువను ఇరు పార్టీలు కోల్పోయారని అన్నారు. బిజెపి పార్టీ నుండి 12 వార్డుల గాను 12 మంది కౌన్సిలర్లను గెలిపించుకొని ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి పాటుపడదామని అన్నారు. అనంతరం పలువురు బీజేపీ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఇందులో ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే సుమన్ రాథోడ్, బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, అంకం మహేందర్, రవీందర్ రెడ్డి, మదిరె శ్రీనివాస్, పొల్సాని అనిల్ రావ్ తదితర మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి--పోచమ్మ అమ్మవారి ఆలయంలో విశేష పూజలు


**సిరికొండ, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్:** సిరికొండ మండల కేంద్రంలోని మహాలక్ష్మి--పోచమ్మ దేవాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది.



సిరికొండతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం ప్రారంభమైన ప్రత్యేక అభిషేకాలలో భక్తులు పాల్గొని, అనంతరం ధూప--దీప--నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి కటాక్షంతో తమ కోరికలు నెరవేరాలని మహిళలు మొక్కుకున్నారు. ప్రతి సంవత్సరం ఇదే నెలలో తాము వివిధ ప్రాంతాల నుండి వచ్చి ప్రత్యేక పూజలు చేసి, మొక్కిన మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందని వారు తెలిపారు.ఆదివారం కావడంతో మారుమూల గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో చేరడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం తీసుకుని తమ కోరికలు తీర్చుకున్నామని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## మార్గ మధ్యలో పాస్పోర్ట్ కోల్పోయిన యువకుడు

ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని లింగాపూర్ గ్రా మానికి చెందిన సాధుల నాగరాజు తన పాస్పోర్ట్ ను బస్‌లో ప్రయాణిస్తుండగా కోల్పోయాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గత జనవరి 31న సాధుల నాగరాజు తన పని నిమి త్తం ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి బాధానకుర్తి నుండి ఖానాపూర్‌కు బస్‌లో వెళుతున్న సమయంలో మార్గమధ్యలో ఎస్7656679 నెంబర్ గల ఒరిజినల్ పాస్పోర్ట్ కోల్పోవడం జరిగిందని తెలిపాడు. పాస్పో ర్ట్ కోల్పోయిన అనంతరం ఆనాటి నుండి నేటి వరకు ఎంత వెతికిన దొరకలేదని అన్నాడు. సోషల్ మీడియా తదితర ఎ టిలో ప్రసారం చేసిన కూడా కోల్పోయిన పాస్పోర్ట్ దొరకడం లేదని ఎవరికైనా దొరికినట్లైతే తనకు అందజేయాలని, వారికి తగిన పారితోషికం కూడా ఇస్తానని ప్రాదేయపడ్డాడు.పాస్పోర్ట్ అధికారులు స్పందించి మళ్లి తనకు కొత్త పాస్పోర్ట్ ఇప్పించాలని సాధుల నాగరాజు అధికారులను కోరాడు.




## అంబులెన్స్‌లోనే కాన్పు...తల్లి బిడ్డ క్షేమం

**సిరికొండ, ఫిబ్రవరి 8 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలం బీంపూర్ గ్రామానికి చెందిన కారాలే అంజనా కి ఆదివారం ఉదయం అకస్మాత్తుగా పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి.



కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహాయంతో 108కు సమాచారం అందించారు. వెంటనే వచ్చి చేరిన అంబులెన్స్‌లో ఇంద్రవెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఆమెకు కాన్పు నొప్పులు ముదిరాయి. అంబులెన్స్ సిబ్బంది సహకారంతో అంజనా సురక్షితంగా ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఇది అంజనాకు రెండో కాన్పు. అనంతరం తల్లి, బిడ్డలను ఇంద్రవెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇద్దరూ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది ఈఎంటి గణేష్, పైలట్ మహేష్ తెలిపారు.

## కృష్ణ కాలనీ అభివృద్ధి నాది....
### - మూడవ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పత్తి ప్రకృతి వెంకటేష్

**నస్పూర్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్:**

కృష్ణకాలనీ అభివృద్ధి బాధ్యత తనదని, అధికార పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని, ఎవరెన్ని మాటలు చెప్పినా పత్తి ప్రకృతి వెంకటేష్ గెలుస్తారని మూడవ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పత్తి ప్రకృతి వెంకటేష్ అన్నారు. ఆదివారం కృష్ణ కాలనీ ఇంటింటి ప్రచారంలో, అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతూ ఉండడంతో,కాలనీ ప్రజలు అడుగడుగున స్వాగతం పలుకుతున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, వార్డు అభివృద్ధికి, కృషి చేస్తానని, అన్నారు. సింగరేణి స్థలాలలో ఇల్లు నిర్మించుకున్న వారికి, ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని, మంచిర్యాల బైపాస్ నుంచి, నస్పూర్ కి మరో రోడ్డు నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారని గుర్తు చేశారు. ప్రజలందరూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.



### అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం
## - సీఐ సునీల్ కుమార్

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల సమయంలో ప్రజలను ప్రభావితం చేసేలా అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు పట్టుకుని కేసు




నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ బి. సునీల్ కుమార్ తెలిపారు.గత రాత్రి వన్ టౌన్ ఎస్ఐ రమ్య ఆధ్వర్యంలో పట్టణంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి వారి వద్ద నుండి రూ.9,120 విలువగల 8.64 లీటర్ల 48 క్వార్టర్ మద్యం బాటిళు మరియు ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు భూపతి వెంకటేష్ తండ్రి పేరు రమేష్, మోచి గల్లి, ఆదిలాబాద్ గంటి కళ్ళ ముఖేష్ తండ్రి పేరు సత్తన్న, మోచి గల్లి, ఆదిలాబాద్ విరిద్దరి పై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల అబ్జర్వర్‌గా ప్రీతం
### డీసీసీ కార్యాలయంలో సన్మానించిన ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్ ,సూర్య మేజర్ న్యూస్:**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల అబ్జర్వర్‌గా నియమితులైన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ఆదివారం ఆసిఫాబాద్ డీసీసీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఎన్నికల



నిర్వహణ, ప్రచార విధానం, వార్డు స్థాయి సమన్వయం, పార్టీ బలోపేతం అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల ఇంచార్జి అధ్యక్షుడు కిషన్ గౌడ్, నాయకులు సోమశేఖర్,కోట్నాక గణపతి , మర్సుకోల లక్ష్మన్ సర్పంచ్, మహమ్మద్,అబ్దుల్లా, నారాయణ, పవర్ రవీంద్ర, అడే వసంత్ రావ్ , కాంబ్లే దత్త , బాలు, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్**

మండలం రవీంద్రనగర్--2 గ్రామానికి చెందిన సుచిత్ర రాయ (27) అనే వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో విషాదాన్ని నింపింది. మృతురాలు పరేష్ రాయ్ భార్య. వీరు బెంగాలీ కుటుంబానికి చెందినవారు. గత పది రోజుల క్రితం సుచిత్ర చెల్లెలికి పాప పుట్టడంతో ఆమె కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఉన్నారు. చెల్లె పాపను చూడటానికి తీసుకెళ్లాలని భర్తను కోరగా, మంగళవారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ ఉండటంతో బుధవారం వెళ్దామని భర్త చెప్పినట్లు సమాచారం. ఈ విషయంపై భర్తపై అలిగిన సుచిత్ర, క్షణికావేశంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగినట్లు తెలుస్తోంది. తీవ్ర అస్వస్థతకు గురైన సుచిత్రను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి రాజేందర్ మండల్ (ఇస్గాన్ విలేజ్ నెంబర్--12) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఇస్లావత్ నరేష్ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

